# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



సోమవారం 08 ఏప్రిల్ 2024 02 పేజీలు


## భానుడి భగభగలు



### - దంచి కొడుతున్న ఎండలు
### - నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు
### - ఉక్కపోతతో అల్లాడుతున్న జనాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07 సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లాలో ఎండలు బగ్గున మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల దాటి నమోదవుతుండడంతో భానుడు తన ఉగ్ర రూపాన్ని ప్రదర్శిస్తున్నారు. ఉదయం నుంచి భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. వేడి గాలులు, ఉక్కపోతలతో జనాలు విలవిలాడుతున్నారు. ఉదయం 9 దాటిందంటే పట్టణ, గ్రామీణ ప్రజలకు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. భానుడి దెబ్బతో జనాలు ఇంట్లో నుండి బయటకు రావాలంటే జంకు తున్నారు. జనాలు లేక రోడ్లన్నీ బోసిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు వెళ్తున్నారు. ఎండ వేడినీ భరించలేక జ్యూసులు నిమ్మరసాలు సేవిస్తూ ఉపశమనం పొందుతున్నారు. ఉష్ణోగ్రతల పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మునుముందు ఎలా ఉంటుందో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



## పంటకు నిప్పటించిన గుర్తుతెలియని వ్యక్తులు



**సదాశివనగర్,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూరు గ్రామానికి చెందిన రైతు జంగం శేఖర్ పంతులు గోధుమ, జొన్న పంటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటిచారు. మొత్తం పంట ఎకరం న్నారా కాలి బూడిదైంది. పంట విలువ 50వేల వరకు నష్టపోయామని రైతు తెలిపారు.

## అజ్ఞానులను అందరం ఎక్కిస్తే డబ్బులకు అమ్ముడు పోయారు

### - డబ్బులకు అమ్ముడుపోయిన నేతలను నిలదీయండి
### - మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆగ్రహం



**బిక్కనూర్,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్ :**

కోళ్ల కొట్టంలో ఉన్న వాడిని తీసుకువచ్చి ఎంపీపీ పీఠం ఎక్కిస్తే, మండలాన్ని అభివృద్ధి చేయకపోగా, కాంగ్రెస్ పార్టీ నాయకులకు 30 లక్షలకు అమ్ముడుపోయిన వ్యక్తి ఎంపీపీ గాలి రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఉమ్మడి బిక్కనూర్ రాజంపేట మండలాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఇటీవల పార్టీ మారిన, మారడానికి సిద్ధంగా ఉన్న నాయకులను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆగ్రహంతో మాట్లాడారు. పార్టీ మారిన ఎంపీపీకి దమ్ముంటే రాజీనామా చేసి తన స్వగ్రామంలో వార్డు మెంబర్ గా గెలవాలని సవాల్ విసిరారు. అలాగే పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన నాయకులను కాదని మధ్యలో వచ్చిన మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి పై, పార్టీ మారిన ఇతర నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, అధికారం కోల్పోగానే పార్టీ మారేవారినీ ప్రజలు నమ్మరని, బీఆర్ఎస్ పార్టీ ద్వారా పదవులను అనుభవించి కష్ట కాలంలో అమ్ముడుపోయిన నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలన్నారు. అనంతరం పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో నియోజకవర్గంలో 30 వేల మెజార్టీ సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్లు నల్లవెల్లి అశోక్, నాగర్తి భూమిరెడ్డి, వెంకట్ రెడ్డి, బాలగోని రాజా గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ వందే మహేందర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గైని శ్రీనివాస్ గౌడ్, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, మండల మహిళా అధ్యక్షురాలు దేవర లక్ష్మి, పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్వామి యువసేన



**బిక్కనూర్,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మిద్దె సిద్ధయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామానికి చెందిన లంబాడి స్వామి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సిద్దయ్య కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబానికి తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు మిద్దె ఇస్రాయెల్ , మిద్దె బుచ్చయ్య, మిద్దె గంగయ్య, మిద్దె భూషణం,అంచనూరి సామెల్, మిద్దె సాయిలు, మిద్దె నవీన్, బ్యాండ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీకే బీసీల మద్దతు..జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్



**ఎల్లారెడ్డి ఏప్రిల్ 07 సూర్య మేజర్ న్యూస్**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ బీసీలకు మద్దతు ఇచ్చే పార్టీకే బీసీలు ఓటు వేసి గెలిపించుకుందామని పార్లమెంట్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని ఆయన కోరారు జనగణన ,కుల గణన చేపట్టి బిసి లకు ప్రాధాన్యత కల్పించే పార్టీలకు గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రతి పార్టీ కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ మొదలగు పార్టీలు 10 సీట్లు అయినా బీసీలకు కేటాయించాలని లేనియెడల బీసీల ఆగ్రహం చవి చూడక తప్పదు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చితల శంకర్ తెలిపారు బిజెపి ప్రధానమంత్రి బీసీ అయి ఉండి కూడా బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేకపోవడం బాధాకరం ఇప్పటికైనా బిసి శాఖ ఏర్పాటు చేయాలని ఆయన కోరినట్లు తెలిపారు పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ 33% పెంచినందుకు చాలా సంతోషంగా స్వాగతిస్తున్నాం అని ఆనందం వ్యక్తం చేసినట్లు అన్నారు అట్లాగే బిసి మహిళలకు బీసీ సబ్ కోట పెట్టాలని చెప్పి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకే ఓటు వేసి గెలిపిస్తమని అన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**- కార్యకర్తలను నాయకులుగా మార్చాలి - బాన్సువాడ ఏరియా ఆసుపత్రిని ప్రక్షాళన చేస్తా : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ - ఎంపీ గా గెలిపిస్తే బోధన్ బీదర్ రైలు మార్గం ఏర్పాటు చేస్తా - ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఆదివారం సాయంత్రం జరిగిన జహీరాబాద్ పార్లమెంటరీ సన్నాక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రాజనర్సింహ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఓటు అనేది ఒక వజ్రాయుధం లాంటిదని, ఓటు ద్వారా ఓ మంచి నాయకుడిని ఎన్నుకునే హక్కు మన రాజ్యాంగం కల్పించిందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పార్టీలో నాయకులకు కార్యకర్తల విలువ తెలియాలని, కార్యకర్తలు ఉంటేనే నాయకుడు తయారవుతారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను నాయకుల చేసే బాధ్యత నాయకుడు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పదేళ్ల పాటు నియంతృత్వ, కుటుంబ పాలన సాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేశామని, ఎంపీ ఎన్నికల తర్వాత మరో రెండింటిని పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఆంధ్రప్రదేశ్ అన్ని రంగంలో అభివృద్ధి చెందిందని మంత్రి గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందని, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో గతంలో పాలించిన గులాబీ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ, తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలను కొనియాడారు, పార్లమెంట్ అభ్యర్థి సురేష్ భారీ మెజార్టీతో గెలిపించాలి, కాంగ్రెస్ పార్టీ త్యాగదారుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో బాన్సువాడ నియోజకవర్గానికి కొత్త రూపం తీసుకువస్తామని అన్నారు. అలాగే బాన్సువాడ ఏరియా ఆసుపత్రిని ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్పత్రిలో అందరికీ కావలసిన వైద్య సౌకర్యాల కోసం వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆరోగ్య వైద్య శాఖ మంత్రి రాజనర్సింహ వెల్లడించారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ మాట్లాడుతూ తాను ఎంపి గా గెలిస్తే బోధన్ బీదర్ రైల్ మార్గం ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు. జహీరాబాద్ పార్లమెంటరీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అండదండలతో అభివృద్ధి చేస్తానని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు మమ్మద్ అలీ షబ్బీర్ అలీ మాట్లాడుతూ. రైతులకు త్వరలో రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ తీర్చిస్తామని ముహమ్మద్ అలీ షబ్బీర్ అలీ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు ఆదాయంతో కెసిఆర్ కు రాష్ట్రం అప్పజెప్పితే, ఇప్పుడు ఈ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారంటూ షబ్బీర్ అలీ కెసిఆర్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. బిఆర్ఎస్, భాజపా రెండు ఒకటేనని, ఎవరికీ ఓటు వేసిన అది భాజపాకే చేరుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రావడానికి కాంగ్రెస్ ఎంపీలను భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, జిల్లా అధ్యక్షుడు కైలాష్ శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్ రావు, నార్ల రత్న కుమార్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, నార్ల సురేష్, రాజిరెడ్డి, పాత బాలు తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ, బీబీపేట మండలాల టిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజా ప్రతినిధులు**



**దోమకొండ, ఏప్రిల్0 7,సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి దోమకొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఉమ్మడి మండలాల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సమక్షంలో ఆదివారం హైదరాబాదులోని గాంధీభవన్ లో తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మండలంలోని లింగుపల్లి తాజా మాజీ సర్పంచ్ సాయిలు, గొట్టిముకుల్ల మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, అంచనూర్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ చింతామనపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు,అంబర్పేట్ మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ మైసయ్య ,మాజీ గ్రామ అధ్యక్షులు సత్తా గౌడ్ లు చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికలలో రాష్ట్రంలో 14 సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షద్కర్ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఇంద్రకరణ్ రెడ్డి , జడ్పిటిసి తిరుమల గౌడ్ ,రామస్వామి గౌడ్. అబ్బురపోయిన స్వామి. ఫిరంగిరాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో గుంతలుగా మారిన రహదారి



**రాజంపేట,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్**

రాజంపేట మండల కేంద్రం నుంచి మెదక్ వెళ్లే రహదారి గుంతలుగా మారింది. దీంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రహదారి పూర్తిగా ధ్వంసమై గుంతలుగా మారింది. రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.



## బాన్సువాడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా బి.సుధాకర్ గౌడ్.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07 , సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఆదివారం బైరి సుధాకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో వడ్రంగి సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి ఎన్నికల నిర్వహణకు కమిటీ సభ్యులు నిర్ణయం మేరకు ప్రెస్ క్లబ్ సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ సుమారు 1986 సంవత్సరంలో స్థాపించడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు బాన్సువాడ ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక ప్రాధాన్యతను ఉంది. ప్రధాన కార్యదర్శిగా గంట చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడి గా గుండుబా శ్రీనివాస్, అశ్వక్,



కోశాధికారిగా ఎన్.శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా నరేష్ గౌడ్, అరుణ్ రెడ్డి, కమిటీ సభ్యులుగా సయ్యద్ జాకీర్ హుస్సేన్, మారిశెట్టి హనుమాన్లు, కోటగిరి సతీష్, శ్యాంసుందర్, ఇలియాస్, మోచి మోహన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో అధ్యక్ష, కార్యదర్శులను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాత్రికేయుల సమస్యలపై దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చింతకుంట సాయగౌడ్, మామిళ్ళ రాజు, రాజేశ్వర్ రెడ్డి, యండమూరి వరప్రసాదరావు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు దేవారం సాయి రెడ్డి, గిరిధర్, మోహినిద్దీన్, శ్రీకాంత్ రెడ్డి, బర్ల సుధాకర్, పండరి గౌడ్, సతీష్ గౌడ్, మల్లికార్జున్, పోచిరాం, రామ గౌడ్, ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## కోట గల్లీలో హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం వితరణ

**- ఉచితంగా శ్రీమద్రామాయణ పారాయణం పుస్తకాల పంపిణీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 07,సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్న పడిగల శ్రీనివాస్ గుప్తా బ్రదర్స్ వారి ఆర్థిక సౌజన్యంతో హనుమాన్ మాల ధరించిన స్వాములకు ఆదివారం మధ్యాహ్నం మహా అన్న ప్రసాదం వితరణ (బిక్షను) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో గణపతి హెూమం చేపట్టారు. అనంతరం హనుమాన్ స్వాములచే ప్రత్యేకంగా భజన నిర్వహించారు. బాన్సువాడ ,బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల నుండి సుమారు 300 మంది స్వాములు బిక్ష మహెూత్సవంలో భాగస్వాములయ్యారు. బిక్ష అనంతరం స్వాములకు తాంబూలం సమర్పించి ఆశీర్వాదం పొందారు. అలాగే బాన్సువాడ కేంద్రానికి చెందిన శ్రీ సంతోషిమాత బుక్ స్టోర్ యజమాని కోటి సంతోష్ గుప్తా ఆర్థిక సౌజన్యంతో ప్రత్యేకంగా ముద్రించిన శ్రీమద్రామాయణం పారాయణం పుస్తకాలను మండల బిక్ష లో పాల్గొన్న స్వాములకు తాంబూలంతో పాటు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సకల కార్య సిద్ధికి చైత్ర, కార్తీక, మాఘ, మాసాలలో తొలి తొమ్మిది రోజులలో శ్రీమద్రామాయణం పారాయణం చేయాలని సూచించారు. వంద నిమిషాలలో పుస్తక పటనాన్ని పూర్తి చేయొచ్చని సూచించారు. ఈ సదవకాశాన్ని హనుమాన్ మాల ధరించిన భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర సీనియర్ ప్రచార కార్యదర్శి కే. సాయ గౌడ్ స్వామి నసుల్లాబాద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అంబిలిపూర్ రాజు స్వామి, పాలకుర్తి దత్తు స్వామితోపాటు బాన్సువాడ మండల కన్వీనర్ గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ తో పాటు బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాలలోని అన్ని గ్రామాల పీఠం స్వాములు పాల్గొన్నారు.